విలీనంతో వేతనాలు బంద్

పారిశుద్ధ్య కార్మికులు లబోదిబో

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

తిరుపతి అర్బన్‌లో మేజరు పంచాయతీగా ఉన్నదాన్ని కార్పొరేషన్‌లో విలీనం చేస్తేమంటే తమ బతుకులు బాగుపడుతాయని అందరూ భావించారు. జీవనప్రమాణాలు పెరుగుతాయని ఆశించారు. పంచాయతీల్లో పని చేసే పారిశుద్ధ కార్మికులు వేతనాలు పెరిగి, కుటుంబానికి కాస్త ఆసరా దొరుకుతుందని భావించారు. తీరా విలీనం అయ్యాక వారి బతుకులు రోడ్డుపాలవడంతో లబోదిబో మంటూ విలపిస్తున్నారు. ఆరు నెలలుగా జీతం ఇస్తే ఒట్టు. కరవమంటే కప్పకు కోపం..విడమంటే పాముకు కోపం అన్న చందాగా శెట్టిపల్లి పంచాయతీ పారిశుద్ధ కార్మికుల బతుకులు అగమ్యగోచరంగా తయారయ్యింది.

శెట్టిపల్లి పంచాయతీ. తిరుపతి అర్బన్‌లో మేజరు పంచాయతీ. మంగళం, శెట్టిపల్లి, వినాయకనగర్, మిట్టగాంధీపురం, సిఆర్ఎస్ క్వార్టర్స్, చెన్నాయిగుంట, శెట్టిపల్లి హరిజనవాడ, ఉప్పరపాలెం, సప్తగిరినగర్ గ్రామాలతో పంచాయతీ ఉండేది. శెట్టిపల్లి పంచాయతీనికి తిరుపతి కార్పొరేషన్‌లో కలిపేందుకు యువ నాయకులు భూమన అభినయ్‌రెడ్డి చొరవ చూపడంతో ఏడాది కింద శెట్టిపల్లి పంచాయతీలోని కొన్ని గ్రామాలు మినహా అన్నింటిని తిరుపతి కార్పొరేషన్‌లో విలీనం చేశారు. చెన్నయిగుంట, మిట్టగాంధీపురం, పాతమంగళం గ్రామం, సప్తగిరినగర్ కలిపి న్యూ మంగళం పంచాయతీగా ఏర్పాటు చేశారు. గతంలో శెట్టిపల్లి మేజరు పంచాయతీగా ఉన్నప్పుడు పంచాయతీలో 20 మంది పారిశుద్ధ కార్మికులు పని చేసేవారు. కార్పొరేషన్ విలీనంతో వారిలో 12 మందిని కార్పొరేషన్‌లో విలీనం చేశారు. మిగిలిన 8 మందిని ప్రస్తుతం మిగిలిన గ్రామాల్లో ఏర్పడిన పంచాయతీలోనే కొనసాగిస్తున్నారు. కార్పొరేషన్ విలీనంతో తమ బతుకులు కాస్త బాగుపడతాయనుకున్న నిరుపేదలైన కార్మికుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా తయారైంది. కార్పొరేషన్‌లో విలీనం అయిన 12 మంది పారిశుద్ధ కార్మికులకు వేతనాలు పెరగకపోగా కార్పొరేషన్ నుంచి కనీసం నెలవారీ జీతాలు కూడా ఇవ్వలేదు. విలీనం తర్వాత కూడా కార్మికుల కుటుంబ పరిస్థితులు తెలిసిన పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆరు నెలల పాటు పంచాయతీ నుంచే గతంలో ఇస్తున్న వేతనాలను కార్మికులకు చెల్లించారు. ముందుగానే చిన్న పంచాయతీ, ఆదాయం తక్కువ కావడంతో కార్మికులందరికీ వేతనాలు చెల్లించలేని పరిస్థితి. దీంతో విలీన కార్మికులకు పంచాయతీ వేతనాలు ఇవ్వడం నిలిపివేసింది. కార్పొరేషన్ కూడా వారి గురించి పట్టించుకోవడం లేదు. ఇంకా ఆర్డర్స్ రాలేదు. చేద్దాం..చూద్దాం అంటూ కార్పొరేషన్ అధికారులు చెబుతుండడంతో ఆరు నెలలుగా వేతనాలు లేక, రెక్కాడితేగాని డొక్కాడని కార్మికులు వెట్టిచాకిరీ చేస్తూనే ఉన్నారు. అధికారులు వారిపై కనికరం చూపకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తమను ఆదుకోవాలని కార్మికులు వేడుకుంటున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వేతనాలు లేక కష్టపడుతున్నాం : వెంకటేశ్వర్లు, ఉప్పరపాలెం

పంచాయతీ ప్రజలు నిద్రలేవక ముందే, వేకువజామున పంచాయతీని శుభ్రపరిచేందుకు కష్టపడుతున్నాం. పంచాయతీ నీటిగా ఉండటంలో మా కష్టం ఎంతో ఉంది. నిరంతరం కష్టించే తమను అధికారులు ఆదుకోవాలి.

అప్పుల పాలవుతున్నాం : టి.తిరుపాల్, ఉప్పరపాలెం

ఆరు నెలలుగా జీతాలు లేక అప్పులు చేసి మరి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. 22 సంవత్సరాలుగా పంచాయతీని నమ్ముకుని పని చేశాను. ఇప్పుడు విలీనం తర్వాత వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి తమకు వేతనాలు ఇవ్వకుంటే కుటుంబాలు రోడ్డుపాలే.

ఎవ్వరో ఒకరు జీతాలు ఇవ్వండి : అమ్ములు, మిట్టగాంధీపురం

శెట్టిపల్లి మేజరు పంచాయతీలో పని చేస్తున్న మమల్ని కార్పొరేషన్‌లో విలీనం చేశారు. కొన్ని రోజులు మా మొర ఆలకించి పంచాయతీ జీతాలు ఇచ్చింది. ఇప్పుడు ఇవ్వలేమని చెప్పింది, మరో పక్క కార్పొరేషన్ అధికారుల్లో స్పందన లేదు. ఎవ్వరో ఒకరు జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోండి.

ఆరు నెలలుగా అలమటిస్తున్నాం : శంకర, మంగళం

గత ఆరు నెలలుగా జీతాలు లేక అలమటిస్తున్నాం. రోజా పనులు చేయించుకుంటున్నారే తప్ప, జీతాలు ఇవ్వడం లేదు. కనీకరం చూపాలని అనేకసార్లు అధికారులను వేడుకున్నాం. ఇక నైనా స్పందించాలి. ఆరు నెలలుగా జీతాల్లేకపోతే ఎలా బతుకుతాం అనుకుంటున్నారు.

'కమలం'తో 'సైకిల్'



టిడిపి శ్రేణుల్లో పెదవి విరుపు

మైనార్టీలు, దళితులు ఎటువైపు..?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కమలం పార్టీ బిజెపితో జనసేన, టిడిపి పొత్తు ఆ పార్టీలకు లాభం చేకూరుస్తుందా? నష్టం వస్తుందా? ఇప్పుడే హాట్ టాపిక్‌గా మారింది. వాస్తవాలను పరిశీలిస్తే ఆ పార్టీలకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2014 తిరుపతి ఎన్నికల సభలో అప్పటి ప్రధాని అభ్యర్థి, ఇప్పటి ప్రధాని మోడీ, టిడిపి, జనసేన అధినేతలు నారా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ కలిసి శ్రీవారి సాక్షిగా నవ్యాంధ్రకు విభజన చట్టాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పిస్తూ, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు రాజధాని నిర్మాణానికి కేంద్రం తమవంతు సహకారం అందిస్తుందని చెప్పారు. అయితే ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చకపోగా, రాజధాని నిర్మాణానికి చెంబుడు నీళ్లు, పిడికెడు మట్టి ఇచ్చి వెళ్లారు. రాష్ట్రాభివృద్ధికి 5 లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే కేంద్ర పరిశ్రమలను తీసుకొస్తామని సెలవిచ్చారు. పదేళ్లపాటు పాలన సాగించారు. చంద్రబాబు ఐదేళ్లు, జగన్ ఐదేళ్లు పూర్తయ్యిందే తప్ప కేంద్రానికి జనసేన, వైసిపి, టిడిపిలు దాసోహమయ్యాయి. ఇంత ద్రోహం చేస్తున్న బిజెపితో మళ్లీ టిడిపి పొత్తు పెట్టుకోవడంపై తిరుపతి, చిత్తూరు జిల్లాల ఓటర్లు బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారు.

టిడిపి, జనసేన శ్రేణులు బిజెపితో పొత్తుపై పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా పుంగనూరు, పలమనేరు, చిత్తూరు నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించే స్థాయిలో ముస్లిం ఓటర్లు ఉన్నారు. పూతలపట్టు, జిడినెల్లూరు, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల్లో దళితులు ఎక్కువగా ఉండడంతో వారి ఓట్లు బిజెపికి పడే పరిస్థితి ఉండదన్నది విశ్లేషకుల అంచనా. శ్రీకాళహస్తి, తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లోనూ శాసించే స్థాయిలో లేకపోయినా గణనీయంగానే ముస్లిం, క్రిస్టియన్ ఓటర్లు ఉన్నారు. బిజెపి ఒక్క సీటు కూడా ఈ రాష్ట్రంలో లేనప్పటికీ ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవడంతో సోమవారం మూడు పార్టీల కూటమి అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. అలాగే తిరుపతి పార్లమెంటు స్థానాన్ని బిజెపి కోరుతోంది. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ మోడీపై వ్యతిరేకతతో టిడిపి, జనసేన అభ్యర్థులపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. ఏదివేమైనా బిజెపి పొత్తు టిడిపి, జనసేనలకు లాభం కంటే నష్టమే ఎక్కువగా చర్చ నడుస్తోంది. వైసిపి ఒంటరిగా పోటీ చేసినప్పటికీ కేసుల భయంతో అణిగిమణిగి ఉంటుంది. ఏదిఏమైనా రాష్ట్రంలో 'మత' రాజకీయానికి మూడు పార్టీలు కొమ్ముగాస్తున్న నేపథ్యంలో త్రిముఖ పోటీ నెలకొనే అవకాశం ఉంది.

ఇంటర్ పరీక్షలకు 683 మంది గైర్హాజర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 683 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐవో ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 87 కేంద్రాల్లో శనివారం జరిగిన జూనియర్ ఇంటర్ పరీక్షలకు 30,294 మంది దరఖాస్తు చేసుకోగా, 29611 పరీక్షలకు హాజరయ్యారని, 683 మంది గైరా హాజరైనట్లు వెల్లడించారు.

జనసేన టికెట్ ఇస్తే పోటీ చేస్తా : సుగుణమ్మ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి అసెంబ్లీ టిడిపి నుంచి పోటీ చేయాలని ఆశతో ఉన్నానని, అయితే బిజెపి జనసేన పొత్తులో భాగంగా టిడిపి తిరుపతి అసెంబ్లీ సీటు వదులుకోవాల్సి వచ్చిందని తిరుపతి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. శనివారం అలిపిరి వద్ద టీడీపీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం జరిగింది. పొత్తులో భాగంగా తిరుపతి అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించారని, జనసేన పార్టీ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆ పార్టీ తరపున పోటీ చేయడానికి తను సిద్ధంగా ఉన్నానని ఘంటాపథంగా పేర్కొన్నారు. వైసిపి పాలనలో తిరుపతిలో జరుగుతున్న అరాచకాలకు తాను నిత్యం పోరాటం చేయడమే కాకుండా ప్రజలకు కష్టసుఖాల్లో అండగా ఉన్నానని చెప్పారు. వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోవాలంటే తనకు టికెట్ ఉంటే గట్టిగా ఓడిస్తానని సుగుణమ్మ తెలియజేశారు. తిరుపతి టికెట్టు జనసేన పార్టీకి తాను సమర్థవంతమైన అభ్యర్థి అని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు, టిడిపి నాయకులు కష్ణ యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర నాయకురాలు సుబ్బరావమ్మ

అంగన్‌వాడీల సమ్మెకాలం హామీలు అమలు చేయాలి :కె.సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వం సమ్మెకాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపి అంగన్‌వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. గూడూరు సిఐటియు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపలే సమ్మె కాలం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అంగన్‌వాడీలు మరో పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. అంగన్‌వాడీల సుదీర్ఘ పోరాటాల సందర్భంగా ఒకేసారి నాలుగు జీవోలు సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎ.ఇంద్రావతి, కార్యదర్శి బివిస్ ప్రభావతి, గూడూరు సిపిఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు బివి రమణయ్య, సురేష్, ప్రసాద్, సెక్టార్ లీడర్లు లక్ష్మి, పెంచలమ్మ, ఆసియా, ఉమా, మంగమ్మ, దిల్‌షా, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి బస్టాండ్ ఎదురుగా ఓల్డ్ వెంకటేశ్వర థియేటర్‌కు వెళ్లేరహదారి వైపు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనుల నిర్మాణానికి శనివారం తిరుపతి ఎమ్మెల్యే, టీటీడి చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ రైల్వే గేట్ మూసివేసిన తర్వాత రైల్వే ట్రాక్ దాటుతూ చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారని, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిల సూచనల మేరకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఎంపీ నిధులు, తిరుపతి నగరపాలక సంస్థ నిధులతో నిర్మాణం చేయనున్నారని తెలియజేశారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జికి అంచనా మొత్తం 2 కోట్ల 17 లక్షలు కాగా, తిరుపతి ఎంపి నిధుల నుండి 75.8 లక్షలు కేటాయించగా, తిరుపతి నగరపాలక సంస్థ నిధుల నుండి 1 కోటి 41 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తాళ్ళూరి రత్నప్రసాద్, ఇతర కార్పొరేటర్లు కోటూరు ఆంజనేయులు, మురళీకష్ణ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ భాష, రైల్వే అధికారులు గుంతకల్ డివిజన్ డి.ఆర్.ఎం వినీత్ సింగ్, ఏడి.ఆర్.ఎం సుధాకర్ పాల్గొన్నారు.

స్విమ్స్ కార్మికులకు వేతనాలు పెంచండి : సిఐటియు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

స్విమ్స్ ఆసుపత్రిలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని శనివారంఉదయం కార్మికులు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు .సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆధ్వర్యంలో స్విమ్స్ కు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో కరుణాకర్ రెడ్డి నివాస గహం వద్ద ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించారు. స్విమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న తమను లక్ష్మీ శ్రీనివాసా కార్పొరేషన్ లో కలిపారని, టీటీడీలోని అన్ని విభాగాల్లో కార్పొరేషన్ కార్మికులకు వేతనాలు పెంచి తమకు పెంచక పోవటానికి కారణమేమిటని ప్రశ్నించారు. వేతనాలు పెంచి, హెూదాలను మార్పు చేయడం ద్వారా తమకు లబ్ధి చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. స్విమ్స్ యాజమాన్యంలో కొందరు అదే పనిగా వేధింపులకు పాల్పడుతున్నారని వారి నుంచి తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తామని, వేతనాలు పెంచుతామని కరుణాకర్ రెడ్డి కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ యూనియన్ నాయకులు రవి, సూరి, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల బాధితులంటే అలసత్వం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

కరకంబాడిలో పేదలు వేసుకున్న గుడిసెలు కూల్చేసిన అధికారులు అర్హుల లిస్టులు ప్రకటించడంలో అలసత్వం వీడి పేదలకు ఇంటి స్థలం చూపించాలని వక్తలు డిమాండ్ చేశారు. శనివారం వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్లస్థలాలు ఇచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే కరకంబాడిలోనూ, తిరుపతిలోనూ వేలాది మందికి పట్టాలు ఇచ్చి స్థలాలు చూపక ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు నగరంలో 2500 మంది అర్హులకు పట్టాలు ఇవ్వలేదని స్వయంగా మున్సిపల్ అధికారులే తెలిపారని చెప్పారు. ఒకవైపు జిల్లా కలెక్టర్ అర్హులకు స్థలాలు ఇవ్వమని ప్రకటిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని చెప్పారు కనీసం అర్హుల లిస్టు కూడా ప్రకటించలేని దుస్థితిలో రెవెన్యూ యంత్రాంగం ఉందని తెలిపారు సిద్దుల రవి పై 2018లో తీర్పు చెప్పిన దానిని అమలు చేయక కబ్జాదారుడికి అండగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. ఇకనైనా అక్రమాలు అరికట్టాలని కోరారు. ఈ రౌండ్ సమావేశంలో శివానందం, రాజశేఖర్ సత్య శ్రీ, దీప, ప్రకాష్ పాల్గొన్నారు

'ఆర్పీ'లకు తప్పని 'వెట్టి'

- రాజకీయ ఒత్తిళ్లతో పనిభారం
- చెత్త పన్నుల వసూళ్లకూ వీరే

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఆర్‌పిలు వెట్టిచాకిరీతో సతమతమవుతున్నారు. పనులు సక్రమంగా చేయలేదంటూ పనిష్మెంట్ విధించడమే గాకుండా రాజకీయ ఒత్తిళ్లు పెరిగాయి. మెప్మా విభాగంలో పట్టణాల్లో పనిచేస్తున్న ఆర్‌పిలకు మూడు నెలలకు ఒకసారి, ఐదు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వడంలో ఆర్‌పిలు కీలకపాత్ర పోషిస్తున్నారు. పని గంటలతో ప్రమేయం లేకుండా పనిచేస్తున్న వీరికి కనీస వేతనం ఇవ్వకుండా, ఆందోళనలు చేస్తే ఉద్యోగాలు ఊడగొడతామని హెచ్చరికలతో వారు మానసికంగా కుంగిపోతున్నారు. గతంలో తిరుపతి కొర్లగుంట మారుతీనగర్‌లో ఉండే ఓ ఆర్‌పి వైసిపి రాజకీయ నేతల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విదితమే.

వేతన పెంపు ఏది?

ఆర్‌పిలకు కనీస వేతనం 10వేల రూపాయలు. అది కూడా సక్రమంగా ఇవ్వని పరిస్థితి. తిరుపతి జిల్లాలో దాదాపు 350 మంది రిసోర్స్ పర్సన్లుగా పనిచేస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన కొత్తలో యానిమేటర్లకు 10వేలు వేతనం ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. అయితే ఇంతవరకూ వారికి రూ.10వేలు ఇచ్చిన దాఖలా లేదు. సాంకేతిక కారణాల పేరుతో ప్రతినెలా వేతన చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి రుణాలు ఇప్పించడంలో తోడ్పాటు చేయాలి. కొత్త గ్రూపులు ఏర్పాటు చేయాలి. పట్టణాల్లో చెత్త సేకరణ నిర్వహణ బాధ్యత వీరిదే. టిడ్కో గృహాలు 35వేల రూపాయల రుణం ఇప్పించాలి. ఒటిఎస్ వసూళ్లు వీరే చేయాలి. జగనన్న తోడు లబ్దిదారుల ఎంపిక మహిళా గ్రూపులకు బ్యాంకు లింకేజి బాధ్యత వీరిదే. స్త్రీ నిధి, ఆసరా పథకాలకు మొబైల్ బ్యాంక్ కీపింగ్ పనులు వీరే చేయాలి. ఇతర పనులు అధికమవడం, మొబైల్‌నెట్ వర్క్ సాంకేతిక కారణాల నేపథ్యంలో అధికశాతం మంది పనులు చేయడం లేదు. వర్కు డన్ పనులు చేయలేని వారి వేతనాల్లో కోత విధిస్తున్నారు. అనేక కుంటిసాకులు చెప్పి వారికి 5వేల నుంచి ఆరువేలు మాత్రమే చెల్లింపులు చేస్తున్నారు. 45 సంవత్సరాలు పైబడిన వారిని తొలగిస్తున్నారు. రాజకీయ వేధింపుల నుంచి వారికి విముక్తి లభించడం లేదు.

ఆర్‌పిలకు రూ.26వేలివ్వాలి

సాయిలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి

ఆర్‌పిలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి. రాజకీయ నాయకుల వేధింపులు మానుకోవాలి. ప్రతినెలా జీతాలు చెల్లించాలి. రాజకీయ సమావేశాలకు ఆర్‌పిలను ఉపయోగించుకోవడం మానుకోవాలి. పనిభారం తగ్గించాలి.

'మఠం' మాటున 'అధికార' భూ'స్వాహా'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజాదృష్టి

అధికారం మనదైతే అంతా మనదే అనుకుంటూ అధికార పార్టీ నాయకుల అక్రమాలకు అంతే లేకుండా పోతోంది. జిల్లాలో మైనింగ్, ఇసుక, ఎర్రచందనం అన్నీ అయిపోయాయి. ఆఖరికి భూములు స్వాహా చేసేందుకు పూనుకున్నారు. అధికారం మాటున ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేసేస్తున్నారు. అది ప్రభుత్వ భూమా, ప్రయివేట్ భూమా అని హద్దులేమి లేవు. కొండలు, గుట్టలు, వంకలు, వాగులు, చెరువులు అయిపోయాయి. ఇప్పుడు ఆలయ భూములు, మఠం భూములపై కన్నేశారు. తాజాగా హథీరాంజీ భూములను ఆవారాగా నొక్కేసేందుకు పథకం వేయడం గమనార్హం.

గత కొంత కాలంగా తిరుపతి కార్పొరేషన్ చుట్టుపక్కల భూస్వాహాలు ఎక్కువయ్యాయి. మంగళం, బిటిఆర్‌కాలనీ వంటి ప్రాంతాల్లో అధికార పార్టీనేతలు ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని, ప్లాట్ల రూపంలో విక్రయాలు చేశారు. కరకంబాడి వద్ద అదికార పార్టీ అనుయాయులు కొండనే ఆక్రమించి, అక్రమమైనింగ్ చేస్తూ, నిరుపేదలకు ఇళ్లస్తలాలు అడిగితే, అధికారుల అండతో లాఠీచార్జీలు, గుడెసెలు కూల్చివేతలు చేపట్టారు. తిరుచానూరు పంచాయతీలో ఏకంగా ప్రయివేట్ స్థలాన్ని అధికార ప్రజాప్రతినిధి అక్రమణకు దిగారు. వీటన్నిటిపై వామపక్షాల ఆధ్వర్యంలో ప్రతిపక్షాలు తిరగబడడంతో కాస్త వెనకడుగు వేశారు. తిరుపతి చుట్టుపక్కల బాబా హథీరాంజీ భూములు వేల ఎకరాలు ఉన్నాయి. వీటిపై మొదటి నుంచి అధికార పార్టీ నాయకులు కన్నేశారు. గతంలో ఉన్న మఠం నిర్వాహలచే లీజు పేరుతో అనేక భూములను 99 సంవత్సరాలు అదీనంలోకి తీసుకున్నారు. ఇది చాలదన్నట్లు తుమ్మలగుంట సమీపంలోని వందల ఎకరాల హాథీరంజీ భూములపై స్థానిక ప్రజాప్రతినిధి అనుయాయులు కన్నేశారు. కొంత మంది చోట మాట నాయకులు రహస్యంగా ప్లాట్లు వేసి పేదలకు విక్రయాలు చేశారు. తీరా వారు అక్కడ నిర్మాణాలు చేపట్టేసరికి, మఠం పేరుతో దాడులకు తెరదీశారు. అలాగని ఆ భూములను మఠం స్వాధీనం చేసుకుంటాదా అంటే అది అంతుచిక్కని సమాధానమే. మఠం భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేదనతో హుటాహుటిన మఠం ఫిట్‌పర్సన్ ఆధ్వర్యంలో పేదల నిర్మాణాలను కూల్చేసి, భూములను స్వాధీనం చేసుకున్నామని మఠం అధికారులు. మాటల్లో చెబుతున్నా, చేతల్లో ధ్వదవైఖరి కనిపిస్తోంది. స్వాధీనం చేసుకున్నామని చెబుతున్న భూముల్లో కనీసం మఠం పేరటి బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. స్థానిక ప్రజాప్రతినిది ఒత్తిడితో ఆ భూముల్లో పేదలను తరిమివేసి, అధికార పార్టీ నాయకులు ఆ భూమిని స్వాహా చేయాలని పథకం వేశారన్నది స్థానికులు, బాధితులు బహిరంగంగా చేస్తున్న విమర్శలు. అందులో నిజం లేకపోలేదు. అధికారులు తీరు కూడా అందుకు అనుమానాలను రేకెత్తించేలా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి అధికార భూస్వాహాలను అడ్డుకట్ట వేయకపోతే. భవిష్యత్ అవసరాలకు అడుగు భూమి కూడా అందుబాటులో ఉండదు, పేదలకు ఇళ్లస్థలాలు అనేవి కలగానే మిగిలిపోయేలా ఉంది. అధికార యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని, అధికార పార్టీ అక్రమాలకు అడ్డుకట్టవేయాలని పలువురు కోరుతున్నారు.

గో ఆధారిత 'మట్టి మనిషి' దేగా సుబ్రమణ్యం

ప్రజాశక్తి - కెవిబిపురం

గ్రామాల్లో రైతులు రసాయన ఎరువులతో విసిగిపోయారు.. రసాయన ఎరువులతో పుడమి కలుషితమైపోయింది.. ఈ నేపథ్యంలో గో ఆధారిత వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు దేగా సుబ్రమణ్యం యాదవ్. తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయంలో ఎక్కువ లాభాలొస్తున్నాయని చెబుతున్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన మట్టి మనిషి, సర్పంచి దేగా సుబ్రమణ్యం సక్సెస్ స్టోరీ అన్నదాతల కోసం...

దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల మాయలో అనేక రకాల రసాయన ఎరువుల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోవడం సేద్యాన్ని పతనావస్థకు చేర్చింది. భూములు నిస్సారంగా మారి, చీడపీడల ఉధతి పెరిగి దిగుబడులు తగ్గుతూ వచ్చాయి. ఓవైపు పెరిగిన పెట్టుబడి, మరోవైపు కూలీల కొరతతో సాగు భారం రైతన్నను వెంటాడుతోంది. సంపాదనలో 80 శాతం వైద్యానికే ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో నే

హైదరాబాద్‌కు చెందిన సేవ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు విజయరామ్ సహకారంతో దేగా సుబ్రమణ్యం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. ఏడేళ్ల క్రితం వరకూ ఎకరం పొలంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించిన ఆయన నేడు మూడు ఎకరాల్లో సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. 400 రకాల దేశవాళీ విత్తనాలను పరిరక్షిస్తూ, ప్రధాన రకాల పంటలను స్వయంగా పండించి, ప్రాసెసింగ్ నిర్వహించి ప్రస్తుత మార్కెట్ ధరల కంటే తక్కువగా అందిస్తున్నారు. సహజ సిద్ధంగా లభించే ఆవుపేడ, సొంతంగా తయారు చేసిన జీవామృతాలు, రసాయన రహిత ఎరువుల ద్వారా పండించి సొంతంగా ఏర్పాటు చేసుకున్న మిషనరీ ద్వారా అత్యంత నాణ్యతా ప్రమాణాలతో అందించాలన్న సంకల్పంతో దేశవాళీ ప్రధాన రకాలైన భాహురూపి, నివారిణి నవార, మైసూర్ మల్లిగ, చిట్టి ముత్యాలు పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం వరి పైరు ఐదు అడుగులకు పైగా పొడవుతో సాగవుతున్న పంటల సాగు కాలం 120-140 రోజులు.

ప్రస్తుతం పండిస్తున్న రకాలు,వాటి ప్రాధాన్యత

భాహురూపి:- పంట కాలం 140 రోజులు. మోకాలి నొప్పులు, మలబద్ధకం తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచి, రోజంతా ఉత్తేజభరితంగా ఉండటానికి సహాయపడుతుంది. రోజు వారి వాడకానికి ఉపయోగపడే రకం.

నివారిణి,నవార:పంట కాలం 120 రోజులు కాగా, షుగర్ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నియంత్రణలో ఉంచడానికి అత్యంత ఉపయోగకరమైన రకం. 45 రోజులు క్రమం తప్పకుండా వాడితే షుగర్ వ్యాధిని నియంత్రించవచ్చున్నారు. కిలో 80 రూపాయలు.

ఆరోగ్యమే మహాభాగ్యం : దేగా సుబ్రమణ్యం



మనిషి మనుగడ ఉన్నంత వరకూ వ్యవసాయం ఉంటుంది. ఓ రైతు ఓ నాటు ఆవు పెంచుకుంటే ఒక ఎకరా ప్రకృతి వ్యవసాయం చేయవచ్చు. ఆవుపేడతో ప్రమిదలు, గోపంచితం లీటర్ పది రూపాయల లెక్కన అమ్ముతున్నాం. ప్రకృతి వ్యవసాయంలో పండే పంటలు తినడం వల్ల మా ఇంట్లో ఎవరికీ ఏ జబ్బులూ రావడం లేదు. మా అమ్మ వయస్సు 95 సంవత్సరాలు. ఇప్పటికీ ఏ జబ్బు లేకుండా ఆరోగ్యంగా జీవిస్తున్నారు. బీపీ, సుగర్ వ్యాధులు లేవు. ఆరోగ్యంగా సంతోషంగా జీవిస్తున్నాం.

ప్రజాభిప్రాయంతో ఎన్నికల మ్యానిఫెస్టో : దగ్గుబాటి పురుందేశ్వరి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ప్రజాహితం కోసమే ప్రభుత్వాల పరిపాలన ఉండాలని, దేశవ్యాప్తంగా రథాలు తిప్పుతున్నామని, ప్రజల ఆలోచనలు తీసుకుని ఎన్నికల మ్యానిఫెస్టో రూపకల్పన చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వైసీపీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్నారు. పేదల కోసం, సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్న సంగతి గత పది సంవత్సరాలుగా చూస్తున్నాం అన్నారు. నీరవ్ మోడీ లాంటి వారికి లోన్లు ఇప్పించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలే అని విమర్శించారు. పెనుబాల చంద్రశేఖర్, జల్లి మధుసూదన్ పాల్గొన్నారు.

పులికాట్ పూడికతీతతో ఉపాధి, పర్యాటక రంగ అభివృద్ధి

- కలెక్టర్ జి లక్ష్మీ శ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : పులికాట్ పూడిక తీత ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఉపాధి, పర్యాటక అవకాశాలు ఏర్పడతాయని, నవాబ్ పేట, పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పులికాట్ ముఖద్వారం పూడికతీత సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ నెల మార్చి 12 వ తేదీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్ విధానంలో పులికాట్ సరస్సు ముఖద్వారం పూడిక తీత పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, ఎంపీ ఎం. గురుమూర్తి, ఎంఎల్సీ మేరిగ మురళి లతో కలిసి పులికాట్ సరస్సులో బోటులో ప్రయాణించి పులికాట్ ముఖద్వారం పూడిక తీత ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పులికాట్ సరస్సులో బోట్ లో ప్రయాణించి అక్కడ వాస్తవిక పరిస్థితులను పరిశీలించి పలు విషయాలు పరిశీలించి నవాబ్ పేట, పూడి రాయదరువు, దుగరాజ పట్నం, మిడుగుర్తి తదితర గ్రామ ప్రజలతో వారి సమస్యలపై ముఖాముఖి నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లు కిరణ్ కుమార్, చంద్ర ముని, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఎస్ ఈ లు శంకర్ నారాయణ, విజయ కుమార్ తదితర జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జెవిని ఆధ్వర్యంలో వియస్ఆర్ స్కూల్ కరస్పాండెంట్, నంది మండలం బాలకృష్ణం రాజు దాతృత్వంతో నిరుపేద గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాజా మాట్లాడుతూ దాత బాలకృష్ణం రాజును అభినందించారు. తొమ్మిది సంవత్సరాలుగా జెవిని క్రమం తప్పకుండా తమ ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణులకు భోజనాలు పంపిణీ చేస్తున్నారని వారి గురించి ఎంత చెప్పినా తక్కువేనని జెవిని సభ్యులందరికీ తమ ఆసుపత్రి సిబ్బంది తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పురుషోత్తం రావు, అశోక్, రాధయ్య, జగదీష్, ప్రభాకర్, విష్ణు, ఇబ్రహీం, శ్రీను, అనంద్, సుబ్బారావు, సాయి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తికి చికిత్సకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - కోట : మతిస్థిమితం లేని వ్యక్తిని అన్ బిన్ సువంధగ్రాల్ అనే సంస్థ చేరదీసి ఇండియన్ మెంటల్ హెల్త్ లో అడ్మిట్ చేశారు. ఈ విషయమై అన్ బిన్ సువంధగ్రాల్ సంస్థ డైరెక్టర్ మోహన్ సాయి మాట్లాడుతూ ఈ వ్యక్తి స్థిమితం లేకుండా సంచరిస్తూ ప్రజలని ఇబ్బందికి గురి చేస్తూ ప్రతి ఒక్కరిని భయభ్రాంతులకు గురి చేస్తుండగా అతడిని పోలీసుల సహకారంతో పట్టుకుని ప్రథమ చికిత్స అందించి తర్వాత ఇండియన్ మెంటల్ హెల్త్ లో అడ్మిట్ చేసి చికిత్స అందేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ బిన్ సువంధగ్రాల్ ఫౌండర్ శ్యామల కుమారన్, అన్ బిన్ సువంధగ్రాల్ డైరెక్టర్ మోహన్ సాయి, సంస్థ సభ్యులు కుమారన్, సురేష్, పూనమల్లె సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర, భాస్కరన్, మనివనన్, అల్బర్ట్ పాల్గొన్నారు.

రియల్మీ 12 సిరీస్ 5జీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఇండియాలో అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ రియల్మీ. రియల్మీ 12 సిరీస్ 5జీ ని లాంచ్ చేసిందని మీడియా టెక్ మార్కెటింగ్, సంభాషణ డిప్యూటీ డైరెక్టర్ అనుజ్ సిద్ధార్థ్ అన్నారు. రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్లను పరిచయం చేసింది. రియల్మీ ప్రయాణంలో ఇది ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది దాని పూర్తి 'మేక్ ఇన్ రియల్' వినియోగదారులతో ప్రతిధ్వనించే రిఫ్రెష్ బ్రాండ్ గుర్తింపుతో ప్రతిబింబిస్తుంది. ఫ్లస్ అనుభవాన్ని ఆఫర్ చేస్తూ మధ్య రేంజ్ ప్రామాణిక స్మార్ట్‌ఫోన్ ని ఆఫర్ చేస్తోంది.

తిరుపతి అభివృద్ధి నిరోధకుడు భాను ప్రకాష్

తిరుపతి టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తన ఉనికిని చాటుకోవడానికి తిరుపతిలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని కోర్టు ద్వారా నిలుపుదల చేస్తూ తిరుపతి అభివృద్ధి నిరోధకుడిగా బిజెపి నాయకుడు భాను ప్రకాష్ తయారయ్యారని తిరుపతి టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్ ఎద్దేవా చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను టిటిడీ బోర్డు సభ్యుడుగా ఉన్న సమయంలో వీవీఐపీల సేవలో తరించానని, నేడు మాజీ అయిన తర్వాత శ్రీవారి సేవలో భక్తులకు సంబంధించిన పలు కానుకలు వెనకేసుకుంటున్నారని ఆరోపించారు. భాను ప్రకాష్ శ్రీవారి దర్శనానికి ఎవరిని తీసుకెళ్లిన తప్పులేదు కానీ, వేరొకరు దర్శనం చేసుకుంటే ఓర్వలేనితనంతో విమర్శలు చేయడం తన బుద్ధిని నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో పసుపులేటి సురేష్, చిరంజీవి, బలరాం, అనిల్ రెడ్డి, బచ్చు ప్రకాష్, కట్ట హరి, మన్యం ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

వైసీపీ నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం వడమాలపేట కు చెందిన పలువురు యువత నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో పలువు ఆ పార్టీలో చేరారు. వీరికి గాలి భాను ప్రకాష్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కొత్తగా చేరిన వారిలో రెహమాన్(పండు), బాబులాల్ యాకూబ్ బాషా, హబీబ్ యుగాలు, తదితరులు వున్నారు. ఈ కార్యక్రమం లో జానీబాషా, చాన్ బాషా, అమీర్ బాషా, మండల పార్టీ అధ్యక్షులు జానా వెంకయ్య, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధులు చినబాబు, ధనంజేయులు నాయుడు, శివ పాల్గొన్నారు.

సామాజిక మార్పుకై ఉద్యమిద్దాం: ఐద్వా

ప్రజాశక్తి - రేణిగుంట: మహిళా సాధికారత, ఆర్థిక సమానత్వం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ సాధన కోసం మహిళలపై అత్యాచారాలు నివారణ కోసం మహిళలందరూ ఐక్యంగా ఉద్యమించాలని మహిళా హక్కుల కోసం పోరాటాలు చేయాలని రేణిగుంట వివేకానంద కాలనీ ఐద్వా సాధన కమిటీ అధ్యక్షురాలు శ్రీదేవి మహిళా సాయిత్రం 5 గంటలకు పేద మహిళలు వేసుకున్న ఇంటి స్థలాలు, భూమిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా ఐద్వా రేణిగుంట మండల కార్యదర్శి, ఎంపీటీసీ ఎన్ రాజేశ్వరి, అంగన్వాడీ రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ధనమ్మ, సంఘమిత్ర మండల కార్యదర్శి లక్ష్మి మాజీ వార్డు సభ్యురాలు ఈశ్వరమ్మ మాట్లాడారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు భరోసా కల్పించడంలో భాగంగా సి ఐ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండలంలోని సంతవేలూరు, వరదయ్యపాలెం పట్టణం లో పోలీస్ సిబ్బంది, శనివారం బిఎస్ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ఉద్రిక్త సంఘటనలు జరగకుండా, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ కవాతు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వరదయ్యపాలెం ఎస్ ఐ ప్రతాప్, ఏ ఎస్ ఐ షణ్ముగం పాల్గొన్నారు.

ట్రస్టు బోర్డు నియామకంపై బలిజ సంఘం హర్షం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ గా మరోసారి అంజూరు తారక శ్రీనివాసులను నియమించడంపై శ్రీకాళహస్తి శ్రీకృష్ణదేవరాయ బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఐవ్వ శ్రీకృష్ణ రాయల్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఛైర్మన్ తో పాటు బోర్డు సభ్యులుగా కొండూరు కృష్ణకుమార్, బుల్లెట్ జయశ్యామ్, కంఠా ఉదయకుమార్, పవన్ కుమార్‌లకు కూడా మళ్లీ అవకాశం కల్పించడం సంతోషదాయకమన్నారు. బలిజ కులస్తులకు పెద్ద పీట వేసి పదవులలో ఉన్నత స్థానాన్ని కల్పించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

నూతన పాది మహల్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఈ.యస్.ఐ. హాస్పిటల్ సమీపంలో 80 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన పాది మహల్, అదేవిధంగా డైనింగ్ హాల్ ను శనివారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మైనార్టీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు యస్.కె.బాబు, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహేబ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులను చేర్చొద్దు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - శ్యాంపల్లి (చంద్రగిరి): కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థులను చేర్పిద్దని ఎస్ఎఫ్ఐ చంద్రగిరి కార్యదర్శి తేజ తల్లిదండ్రులను కోరారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో చేర్పి విద్యార్థుల జీవితాలను నాశనం చేయొద్దని కరపత్రం విడుదల చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలో కేవలం చదువుల ఒత్తిడి, అక్రమ ఫీజులు తప్ప ఇక విద్యార్థులకు మానసిక ఎదుగుదల, సమాజం పట్ల అవగాహన ఉండదని అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీ ను అరికట్టడంలో విద్యా శాఖ అధికారులు విఫలం చెందారని విమర్శించారు. ముందస్తు అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తే అరికట్టి, స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు అధ్యక్షుడు నరేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీవాస్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - వెద్దేమ: ఏర్పేడు మండలం కొకాల పంచాయతీ లక్ష్మీ వెంకటాపురం గిరిజన కాలనీలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని మానవ హక్కులు, సామాజిక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఈసీ మెంబర్ డాక్టర్ బి కొండయారెడ్డి, సంస్థ వాలంటీర్ మస్తాన్, మమత విద్యావేత్త , ఇతర గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

గ్యాస్ పైపు లైను కాంట్రాక్టర్ ధన 'దాహం'

- ఇష్టారాజ్యంగా రహదారులకు తూట్లు
- కళ్లప్పగించి చూస్తున్న మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి - నాయుడుపేట

ఉన్నవే అంతంతమాత్రంగా రోడ్లు. సెజ్ కారణంగా రోజురోజుకూ పెరిగిపోతున్న వాహనాలు. వాహనదారుడు బండి బయటకు తీయాలంటే బెంబేలెత్తే పరిస్థితి. పాడైపోయిన రోడ్లను బాగు చేయించాల్సిన నాయకులు, అధికారులు లాభాలే పరమావధిగా రహదారులకు తూట్లు పొడుస్తున్నారు. అనవసరమైన ప్రాజెక్టులకు ఇష్టానుసారం అనుమతులు ఇచ్చి ఉన్న కొద్దిపాటిరోడ్లను సైతం తవ్వేస్తూ వాహనాలు తిరగలేని పరిస్థితులు కల్పిస్తున్నారు. గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టును తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనంటూ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారు. ప్రైవేట్ సంస్థలు వారికున్న పరిధులు దాటేస్తూ అక్కడ నీళ్లపైపు ఉందా, ఇంకా ఏమైనా ప్రజలకు ఉపయోగకరమైనవి ఉన్నాయా అనే ఆలోచన లేకుండా తూట్లు పొడుతూ గుంతలు చేస్తున్నారు.

ఏదైనా రోడ్డు పగలగొట్టి ప్రైవేట్ వ్యక్తులు పైప్‌లైన్లు వేయాలన్నా మున్సిపాలిటీ నుంచి గాని, పంచాయతీల నుంచి గానీ అనుమతులు తప్పనసరి. రోడ్లు పగలగొట్టే సమయంలో సదరు మున్సిపాలిటీ ప్లానింగ్ డిపార్టుమెంట్, శానిటేషన్ సిబ్బంది ఎక్కడెక్కడ ఏఏ పైప్‌లైన్లు ఉన్నాయో ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు తెలియజేస్తారు. అయితే మున్సిపల్ సిబ్బంది నిద్రావస్థలో ఉండడంతో ప్రైవేట్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా గుంతలు చేసేస్తున్నారు. దీంతో జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. నీరు మొత్తం వృథాగా పోయి ప్రజలకు ఇబ్బందులు

గురిచేస్తోంది. రానున్నది ఎండాకాలం. నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుంది. ప్రతి బొట్టు జాగ్రత్తగా కాపాడుకోవాలి. గతంలో నాయుడుపేట ప్రజలకు నీటి కష్టాలు రావడంతో ట్యాంకర్లతో తోలిన పరిస్థితి ఉంది. అయితే మున్సిపల్ అధికారులు, గ్యాస్ పైప్‌లైన్ కాంట్రాక్టర్ కళ్లప్పగించి చూస్తున్నారు. 17వ వార్డు సెబ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక సిమెంట్ రోడ్డు పగలగొట్టడంతో నీటి పైప్‌లైన్ పగిలి రాత్రంతా నీరు వృథాగా పోతూనే ఉంది. ఇప్పటికైనా సదరు గ్యాస్ పైప్‌లైన్ కాంట్రాక్టర్ ధన దాహానికి స్వస్తి పలికేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలి. రహదారుల గుంతల వల్ల నిత్యం మెకానిక్‌షెడ్డుల్లో వాహనాలు మూలుగుతున్నాయన్నది నాయుడపేట వాహనదారుల ఆవేదన.

వైభవంగా పరమ శివుని రథోత్సవం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 7వ రోజైన శనివారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవం తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఉదయం 9గంటల నుంచే తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి భక్తులతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ఉత్సవ నిర్వహణ ప్రత్యేక అధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి, పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, పలువురు ప్రముఖులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. కాగా రథోత్సవం సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశా రు. అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచారు. భక్తుల మధ్య తొక్కిసలాట జరగ కుం డా జాగ్రత్తలు తీసు కున్నారు. రథోత్సవం సం దర్భంగా తెలుగు సంస్కృతి ని చాటి చెప్పే విధంగా ప్రదర్శిం చిన వివిధ కళారూపాలు భక్తుల ను ఆకట్టుకున్నాయి.

మద్దతు కావాలంటే అభ్యర్థిని మార్చండి..

వైసీపీ అధిష్టానానికి సత్యవేడు నాయకుల వినతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సత్యవేడులో వైసిపి అభ్యర్థి స్థానికులు అయితేనే మద్దతు ఇస్తామని, తమ మద్దతు కావాలంటే ప్రస్తుతం అభ్యర్థిని మార్చాలని వైసిపి నాయకులు దొరైవేలు అధిష్టానానికి తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుదర్శన్ రెడ్డి తరువాత ఆయన అనుచరులుగా కొనసాగుతున్న తమకు పార్టీ వ్యవహారాలలో పెద్దదిక్కుగా వ్యవహరించే అపరంజిని సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ అధిష్టానం ప్రకటించాలని మంత్రి పెద్దిరెడ్డికి ఇప్పటికే విన్నవించామన్నారు. అపరంజని కాకుండా వేరొక అభ్యర్థిని వైసిపి తరపున ఎన్నికల బరిలో నిలబెడితే తాము పనిచేయలేమని

మాట్లాడుతున్న వైసిపి నాయకులు దొరైవేలు

స్పష్టం చేశారు. స్థానికులుగా ఉండే అపరంజి ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఆయనే తమకు అభ్యర్థిగా ఉండాలని ఆకాంక్షిస్తు న్నామన్నారు. పార్టీ క్యాడర్ ఆశాభవాన్ని అర్థం చేసుకొని వైసిపి అధిష్టానం అభ్యర్థిని మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, మోహన్, కృష్ణయ్య, రాజేంద్ర, చిన్నదొరై, సౌరి, సింగారం, శివరాజ్, ప్రసాద్, రామయ్య, గోవిందస్వామి పాల్గొన్నారు.

ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పిలే బాధ్యత వహించాలి

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మాత శిశు మరణాలను అరికట్టడం, గర్భిణులు గర్భం దాల్చిన నాటి నుండి కాన్పు వరకు ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్ పి లు ప్రధాన బాధ్యత వహించాలని వైద్యాధికారి చంద్రకళ తెలిపారు. శనివారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిఎంఎస్ఎంఎ కార్యక్రమానికి హాజరైన 23 మంది గర్భిణులను పరీక్షించి వారిలో లోపాలున్న వారిని పలు రకాల రక్త పరీక్షల ద్వారా గుర్తించి వైద్య సేవలు అందించారు. ప్రధానంగా రక్తహీనత కలిగిన గర్భిణులకు ఐరన్ సుక్రోస్ సెలైన్ ద్వారా అందించారు. ప్రతి ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పిలు గర్భవతిగా నమోదు అయిన నాటి నుండి కాన్పు సమయం వరకు ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా ఆరోగ్య సేవలు అందించే సుఖ ప్రసవం వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా హై రిస్క్ గర్భవతులను ప్రతి నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. శుక్రవారం రాత్రి పీహెచ్సీలో డెలివరీ అయిన తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్స్ మైథిలి, గోపి కిరణ్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, గర్భవతులు హాజరయ్యారు.

జిల్లాలో సీఎన్జీ ధర తగ్గింపు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి చిత్తూరు జిల్లాలో సహజవాయువు ఇంధనాన్ని ఎక్కువగా ఎంచుకుంటున్న వాహన యజమానులకు తగిన ప్రతిఫలమివ్వాలనే నిబద్ధతతో, ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ సిఎన్ జి ధరలో కిలోకు రూ.2.50 తగ్గించినట్లు ఆ సంస్థ రీజినల్ హెడ్ గౌతమ్ ఆనంద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలో ప్రస్తుతం ఉన్న రూ. 93, కేజీ నుండి రూ. 90.50 కేజీకి సిఎన్జి ధర తగ్గింపు చేస్తున్నామన్నారు. 3 వీలర్ ఆటో, కార్, చిన్న వాణిజ్య వాహనాలు, సిఎన్జి ఇంధనాన్ని ఉపయోగించే ట్రక్ అండ్ బస్సు యజమానులు ఇప్పుడు డీజిల్ తో పోలిస్తే 30 శాతం, పెట్రోల్‌తో పోలిస్తే 50 శాతం వరకు ఆదా చేయవచ్చన్నారు. మార్చి 7వ తేదీ నుండి, సవరించిన రేటును వాహన యజమానులకూ అందుబాటులో ఉంటాయన్నారు. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, కడప జిల్లాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తున్న దేశంలోని ప్రముఖ నగర గ్యాస్ పంపిణీ సంస్థ లలో ఒకటిగా సంస్థ నిలిచిందన్నారు. సాంప్రదాయ ఇంధనాలతో పోలిస్తే భద్రత, సౌలభ్యం, ఆర్థిక ప్రయోజనాలను పరంగా మెరుగైందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేతనం కోసం అక్సోరా కార్మికుల ధర్నా

- పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-తొట్టంబేడు: వేతనాలు చెల్లించాలంటూ మండలంలోని రౌతుసూరమాల సమీపంలో ఉన్న అక్సోరా కంపెనీ కార్మికులు ఆదివారం నిరసన తెలిపారు. వెంటనే వేతనాలు చెల్లించకుంటే విధులు బహిష్కరిస్తామంటూ పరిశ్రమ ఎదుటమెరుపు సమ్మె నిర్వహించారు. అయినా పరిశ్రమ నిర్వాహకులు స్పందించక పోవడంతో కార్మికులు తొట్టంబేడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ అక్సోరా పరిశ్రమలో 43మంది కార్మికులు పని చేస్తున్నామన్నారు. పరిశ్రమ నిర్వాహకులు తమకు మూడు మాసాలుగా వేతనం చెల్లించడం లేదని వాపోయారు. నెల జీతాలపై ఆధారపడి జీవించే మాకు కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరమార్లు యాజమాన్యం దృష్టికి వేతనాల సమస్యను తీసుకెళ్లినా వారి నుంచి నిర్లక్ష్యంగా సమాధానం వస్తోందని దీంతో చేసేదిలేక పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

ధర్నా చేస్తున్న అక్సోరా కార్మికులు

ఇద్దరు సిఐలు దాడి చేశారు

పులివర్తి సుధా రెడ్డి ఆరోపణ

ప్రజాశక్తి తిరుపతి సిటీ: 'ఇద్దరు సిఐలు నాపై దాడి చేసే గాయపరిచారు..' అని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులవర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ఆరోపించారు. స్థానిక తన పల్లి రోడ్డు లోని వారి స్వగృహంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తుమ్మలగుంట మఠం భూములు దురాక్రమణ పేరుతో తొలగిస్తుంటే అడ్డుకున్నామన్నారు. ఇద్దరు సిఐలతో పాటు 40 మంది పోలీసులు తనపై దాడి చేశారని ఆరోపించారు. ఆ ఇద్దరు సిఐలు మహిళలు అని చూడకుండా దురుసుగా ప్రవర్తించారన్నారు. ఈస్ట్ సిఐ మహేశ్వరి రెడ్డి, రేణిగుంట సిఐ మల్లికార్జున రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో తన కాలు ఫ్రాక్చర్ అయిందన్నారు. ఇంటికొక్క జెసిబితో, 500 మంది పోలీసులతో అర్థరాత్రి పేదల ఇళ్లు కూల్చడం ఏమిటి అని ప్రశ్నించారు. పులివర్తి నానిని హౌస్ అరెస్ట్ చేసి పక్కా పథకం ప్రకారం పేదల ఇళ్లు కూల్చి వేశారని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మఠం భూములను ఆక్రమించుకోవడం కోసం పేదలపై దాడులు చేయించి ఇళ్లు నేలమట్టం చేయించారన్నారు. ఇప్పటికే ఆయన తుమ్మలగుంట చెరువును ఆక్రమించారని, దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. రామచంద్రాపురంలో కొండను పూర్తిగా ఆక్రమించేశారని విమర్శించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'శంఖారావం'

ప్రజాశక్తి -చిట్టమూరు: మండల పరిధిలోని టిడిపి కార్యాలయ ఆవరణలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు అధ్యక్షతన టిడిపి 'శంఖారావం' సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సూపర్ సిక్స్ పథకాన్ని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాల్సిన అవసరం వుందన్నారు. కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కో విద్యార్థికి 15వేలు ఆర్థికసాయం, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు సంవత్సరానికి రైతు భరోసా ద్వారా 20వేల రూపాయల సాయం వంటి పథకాలను వివరించారు. ఈ పథకాలన్నిటిని



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు సునీల్‌కుమార్

కుటుంబ సాధి కార సర్వే వాలంటీర్ల ద్వారా ఉన్న 60 మంది ప్రజలకు వివరిం చాలని సునీల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు మారం రెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి గుండు బోయిన కస్తూరయ్య, రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సునీల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జి చిన్నరావు, ముస్లిం మైనార్టీ నాయకులు రషీద్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కె చెంచురామాచారి, గూడూరు నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు కావలి రెడ్డి శివారెడ్డి, గిరి నాయుడు, కాకి ఏడుకొండలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: నాలుగో విడత ఆసరా చెక్కులను బుచ్చినాయుడు కండ్రిగ వైసిపి మండల కన్వీనర్ ఆరని విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో , సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతాటి రాజేష్, ఎంపీ గురుమూర్తి చేతుల మీదుగా ఏపిఎం ఇందిరా అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 729 మహిళల గ్రూపులకు 6.61 కోట్ల రూపాయలు మహిళల ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. అభివృద్ధి కోసం 100 పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని తెలిపారు. జగనన్న ప్రభుత్వం వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం జగనన్న చిత్రపటానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి , వైసిపి మండల అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి, వెలుగు సిబ్బంది, మండల వెలుగు గ్రూపు సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలంలోని అర్హులైన 2,440మంది మహిళలకు మంజూరైన నిధులు 4కోట్ల 58 లక్షల చెక్కును సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కివివేటి సంజీవయ్య చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ తన కుటుంబాన్ని చక్కగా దిద్దుకునేందుకు ఈ చేయూత నిధులు ఆర్థిక ప్రగతికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల ఉప అధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఈశ్వరవాక శ్రీనివాసరెడ్డి, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, గోపిరెడ్డి పాల్గొన్నారు.

క్రైం న్యూస్

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: మానసిక ఒత్తిడి కారణంతో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుపతిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాధమునివీధిలోని ఎస్‌విఆర్ ప్లాజాలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రుద్రపూర్‌కు చెందిన అనూస్ పాండే (17), ఫ్యాన్సీ షాప్‌లో పని చేస్తూ దీప్ నారాయణ పాండే స్నేహితుడుతో కలసి ఉంటున్నాడు. శనివారం ఉదయం రూములోని ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనూప్ పాండే మానసిక ఒత్తిడితో తీవ్ర ఆలోచనల వల్లే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి స్నేహితుడు దీప్ నారాయణ పాండే పోలీసులకు వెల్లడించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- పిచ్చాటూరు: టిప్పరు అదుపుతప్పి ట్రాక్టరు మీదికి దూసుకుపోవడంతో మధ్యన వెళుతున్న స్కూటరిస్టు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. పిచ్చాటూరు మండలం లో టిప్పర్ అదుపు తప్పి ట్రాక్టర్ మీదకు దూసుకుపోయింది. టిప్పర్ లారీకి మధ్యలో వెళుతున్న ద్విచక్ర వాహనా దారుడు వెంకటేష్ కుమారుడు భాను ప్రకాష్ (20)ను లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో భానుప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రామాపురానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎ ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- రేణిగుంట : గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ వద్ద ఇన్నోవా క్రిస్టా వాహనం ఢీకొని గుర్తుతెలియని సుమారు (65) మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కేఎల్ఎం హాస్పిటల్ సర్కిల్ నుండి పుత్తూరు వైపునకు వెళ్తున్న ఇన్నోవా క్రిస్టా వాహనం అశోక్ లేలాండ్ వద్ద రోడ్డు పక్కన వెళ్తున్న గుర్తు తెలియని వృద్ధుడిని ప్రమాదవశాత్తు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వృద్ధుడు టవల్ చుట్టుకుని తెల్ల కలర్ షర్టు ధరించి ఉన్నాడు. అంతకుమించి మృతుడు వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతుడు వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే గాజులమండ్యం ఎస్సై ధర్మారెడ్డి సెల్ నంబర్ 9440900728 సంప్రదించాలని కోరారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :రోటరీ వారోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో వృద్ధులకు నెలకు సరిపడా నిత్యవసరాలను ఈ సందర్భంగా సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ ఏడు రోజులు పాటు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం చేసిన సేగు శ్రీనివాసులుని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి, ఆడిటర్ రామ్మోహన్ రావు, వాసుగౌడ్, ధనంజయ రెడ్డి, నాసిన నాగులు, తాళ్లూరు శ్రీనివాసులు, ఎస్ఎల్ఎన్ బాబు, సూర్య సుబ్రహ్మణ్యం, కృష్ణంరాజు, రవీందర్ రెడ్డి, పచ్చ శ్రీనివాస్ నాయుడు. బలరాం రెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణ మాడ వీధుల్లో నిర్వహించిన రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు శ్రీకాళహస్తి యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ, నీరు, అన్నదానం చేశారు. ఎస్టీయూఏపీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకురాలు కందల శ్రీదేవి, తొట్టంబేడు ఎస్టీవో ఈశ్వరయ్య, సూర్య ప్రకాష్, శ్రీనివాసులు, విజయ్ కుమార్, వెంకటకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

కుర్జాగుంట ఎస్‌టి కాలనీ రోడ్డు ఆక్రమణ

ప్రజాశక్తి -వెంకటగిరి :వెంకటగిరి మండల పరిధిలోని కుర్జా గుంట ఎస్‌టి కాలనీ రోడ్డును అదే గ్రామానికి చెందిన కొంత మంది ఆక్రమించారు. ఈ కాలనీకి

ఆక్రమణకు గురవుతున్న కుర్జాగుంట ఎస్‌టి కాలనీ రోడ్డు

వెళ్లాలంటే ప్రధాన దారి ఇదే.. గతంలో పంచాయతీ నిధులతోనే ఈ రోడ్డును ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు ఆక్రమణకు గురవడంతో ఎస్టీలు సరైన రోడ్డు మార్గం లేక గుడ్జాగుంట గ్రామం నుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆక్రమణ దారులకు ఎంత మంది రోడ్డును వది లేయాలని చెప్పి నా.. నచ్చచెప్పినా వినకుండా రోడ్డు ఆక్రమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రెవెన్యూ అధి కారులు పరిశీలించి ఎస్టీలకు రోడ్డు వసతి కల్పించాల్సిన అవసరం ఎంతైె నా ఉంది.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM IVth ADDL DISTRICT JUDGE:: TIRUPATI
M.V.O.P.No.131 of 2023

Between:
G.Srinivasulu ... Petetioner
And
K.Rajesh Kumar Yadav and Others ...Respondents

NOTICE TO RESPONDENT NO.1

K.Rajesh Kumar Yadav,S/o. Late Prasad Yadav, Hindu, aged 40 years, Driver of Goods Carriet Tipper Lorry, bearing Reg. No.KA53D7788, Residing at Rampur Village, Kalya Post, Bhajpur District, Bihar State.

Please take notice that the accident O.P. was filed by the petitioner for Rs.20,00,000 and that same has been posted on 21.03.2024 for your appearance. Please attend on that day before the above said court by 10:30am and file your objections if any. Otherwise thematter will be decided exparte.

Hearing Date: 21.03.2024

Sri N.MANOHAR, M.A., B.L.,
Advocates for Petitioner
Tirupati, Cell:9346981333.

గ్రామపంచాయతీ కార్యాలయం, తిరుచానూరు

రె.క నెం. 03/2024 తిరుచానురు, తేది: 05-03-2024

తిరుపతి జిల్లా : తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామపంచాయతీ

ప్రైవేటు బస్టాండు, మరియు అంగడి గదుల బహిరంగ వేలపు నోటిఫికేషన్

2024 వ సంవత్సరము ఏప్రిల్ నెల 01 తేదీ మొదలు 2025 వ సంవత్సరము మార్చి నెల 31వ తేదీ వరకు కూడిన ఒక సంవత్సరమునకు తిరుచానూరు గ్రామ పంచాయతీకి చెందిన **టూరిస్టు బస్టాండు** (APSRTC బస్సులు, ప్రభుత్వ వాహనములు మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ వాహనములు మినహాయించి) నందు రుసుము వసూలు చేయు గుత్త హక్కును మరియు వాణిజ్య సముదాయపు అంగడి గదులను నెలవారి బాడుగ పద్ధతిపై ఇచ్చుటకు **2024-2025** వ సంవత్సరమునకు **13.03.2024 వ తేది బుధవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు** తిరుచానూరు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు గ్రామ పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అనంతరము **సాయంత్రం 3.00 గంటల నుండి** బహిరంగ వేలము వేయబడును. బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లు. టెండరు దారుల సమక్షమున తెరువబడును. వేలము నందు మరియు సీల్డు టెండరు నందు హెచ్చుపాట ఏదైతే దానినే పరిగణలోనికి తీసుకొనబడును. సదరు బహిరంగ వేలమును నిలుపుదల చేయుటకు, పాక్షికంగా రద్దుపరచుటకు పంచాయితీ కార్యదర్శికి అధికారము కలదు.

క్రమ సంఖ్య	గుత్త వివరములు	చెల్లించవలసిన ధరావత్తు	సబ్-రిజిస్ట్రారు/తహసీల్దారు కార్యాలయము నుండి అవసరమగు సాల్వెన్సీ	సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన ధరావత్తు
1.	ప్రైవేటు టూరిస్టు బస్టాండు (APSRTC ప్రభుత్వ వాహనములు మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ వాహనములు మినహా)	25,00,000/-	25,00,000/-	40,00,000/-
2.	20 అంగడి గదులను (గది నెం.11 తప్పు) వెలవారి బాడుగ పద్ధతిపై బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు (8వ నెంబరులో గల గదిని నాయీ బ్రాహ్మణులకు కేటాయించడమైనది.)	20,000/-	-	-
	అంగడి గది నెం. 11 నకు (మెట్లక్రింద గది)	10,000/-	-	-

చెల్లించవలసిన ధరావతు వివరములు

షరా : 1. వేలములో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు వుండరాదు. ధరావత్తు మొత్తము చెల్లించుటకు జాతీయ బ్యాంకుల నుండి తీసిన డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు మాత్రమే స్వీకరించబడును. డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు పంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతి, తిరుచానూరు పేరున తీసి వేలమునకు ముందుగా అందజేయవలెను. హెచ్చు పాటదారుని పాటను గ్రామ పంచాయతి వారు ఖాయపరచిన పిదపనే మిగిలిన డిపాజిట్టుదారులకు నిబంధనల మేరకు వారి డి.డి. లను వారికి వాపసు చేయబడును. బహిరంగ వేలము పూర్తి అయిన వెంటనే ఒకటవస, రెండవ హెచ్చు పాటదారుల వేలము డిపాజిట్టు మినహా మిగిలిన వారికి వారు చెల్లించిన డిపాజిట్టు డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు వాపసు ఇవ్వబడును. **2.** నిర్ణీత డిపాజిట్లు చెల్లించినవారిని మాత్రమే బహిరంగ వేలమునకు అనుమతించబడును. ఇతరులు బహిరంగ వేలము నందు పాల్గొనుటకు అనుమతించబడదు. మరియు డిపాజిట్టు చెల్లించువారు జిఎస్‌టి నెంబరును కలిగి ఉండవలెను. మరియు పాస్‌పోర్టు సైజు ఫోటో ఒకటిని మరియు నివాసపు నిర్ధారణ కార్డులు అనగా ఆధార్/ఓటరు కార్డు/డ్రైవింగ్ లైసెన్సు/పాన్ కార్డు / పాస్‌పోర్టు/ రేషన్ కార్డు ఏదేని ఒకటిని అర్జీకి జతపరచి ఇవ్వవలెను. **3.** సాల్వెన్సీ అనగా సబ్ రిజిష్టరు/తహసీల్దారు కార్యాలయము నుండి పొందిన సాల్వెన్సీ మాత్రమే స్వీకరించబడును. మరియు బ్యాంకు గ్యారెంటీ అనగా (సాల్వెన్సీ సర్టిఫికెట్ నందు పొందపరచబడిన గ్యారెంటీ మొత్తము పాటదారుడు చెల్లించని యెడల బ్యాంకు వారు పూచికత్తుగా వుండు విధముగా) **4.** వేలపుదారుడు వేలము ఖాయపరిచిన **"7"** రోజుల లోపల వేలపు మొత్తమునకు మరియు ప్రస్తుతం పరిగణలో ఉన్న రేట్ల మేరకు స్టాంపు డ్యూటీని చెల్లించవలెయును. మరియు నిబంధనల మేరకు Income Tax మరియు GST చెల్లించవలెను.

షెడ్యూలు-1 (ప్రైవేటు బస్టాండు)
రుసుములు వసూలు చేయవలసిన వివరములు

వ.నెం	టూరిస్టు బస్టాండు నందు వసూలు చేయవలసిన వాటి వివరములు	వసూలు చేయవలసిన రుసుము
1.	తిరుపతి-తిరుచానూరు తిరుగు ప్రైవేటు బస్సులకు 1కి రోజుకి 1కి	100.00
2.	టూరిస్టు బస్సులకు, మెటడోరు వ్యాను రోజు 1కి	100.00
3.	శ్రీ శ్రీనివాస మాక్సీ క్యాబ్ వ్యాన్ ఓనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ లైసెన్సు పొందిన వారి వద్ద నుండి మాత్రం మెటడోరు వ్యాను రోజు 1 కి	70.00
4.	క్వాలీస్, సుమో, ట్రాక్స్, కారు మొదలగు వాహనములకు 1 రోజు 1 కి	60.00
5.	జీపు, ట్రాక్టరు మొదలగు వాహనములకు 1 రోజు 1 కి	50.00
6.	ఆటో వాహనములకు 1 రోజు 1 కి	5.00

గమనిక:- బస్టాండు ప్రస్తుతము వున్న రీతిలోనే ఫీజులు వసూలు చేసికొనవలెను. అదనముగా బస్టాండునకు ఎటువంటి సదుపాయములు కల్పించబడవు. **ముఖ్య గమనిక:- వేలపు నిబంధనలు వరుస నెం.1 నుండి 35 వరకు కార్యాలయపు పని వేళల యందు వచ్చి తెలుసుకొనవచ్చును.**

కె. రామచంద్రారెడ్డి, సర్పంచ్, తిరుచానూరు గ్రామ పంచాయతీ
ఎ.గిరిధర్, విస్తరణాధికారి, (పం.రా & గ్రా.అ), తిరుచానూరు గ్రామ పంచాయతీ
యస్.శివశంకర రాజు, పంచాయతీ కార్యదర్శి,తిరుచానూరు గ్రామ పంచాయతీ